తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట | జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

సోమవారం

23 ఫిబ్రవరి 2026

పేజీలు : 12




## బాధిత కుటుంబానికి

# అండగా ఉంటాం

### మాజీ జడ్పిటిసి పరమాల బాలకిష్టయ్య కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు







చిన్నంబావి ఫిబ్రవరి 22 జనం సాక్షి చిన్నంబావి మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో ఇటీవల మరణించిన మాజీ జడ్పిటిసి పరమాల బాలకిష్టయ్య కుటుంబాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు పరమర్శించి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గ్రామంలో ఇటీవల మరణించిన ఆకుల నరసింహ, మల్లీశ్వరీ కుటుంబాలను మంత్రి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామంలో గంగపుత్ర సంఘం భవన నిర్మాణానికి మంత్రి జూపల్లి కృష్ణారావు భూమి పూజ చేశారు. చిన్న మారూర్ గ్రామంలో ఇటీవల గుండె పోటుతో మరణించిన పింజరి బాలపీర్ (35) కుటుంబాని మంత్రి పరామర్శించి మనోధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని ధైర్యం చెప్పారు. అనంతరం మండల కేంద్రంలో దివ్యాంగులకు మంజూరైన రెట్రో ఫిట్టెడ్ స్కూటీలను మంత్రి జూపల్లి కృష్ణారావు, వనపర్తి జిల్లా వికలాంగుల విభాగం అధ్యక్షుడు ఎస్.భాను కుమార్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్, రామచంద్రారెడ్డి, కళ్యాణ్ కుమార్, బీచుపల్లి యాదవ్, చిదంబర్ రెడ్డి, కృష్ణ ప్రసాద్ యాదవ్, టాక రెడ్డి, తేజ రెడ్డి, కురుమూర్తి, రామస్వామి, కిరణ్ కుమార్, విమలెంక శివుడు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హయాంలో ప్రజాస్వామ్యం ఖూనీ

### ఎమ్మెల్సీ అంజిరెడ్డి



రామచంద్రాపురం, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఎమ్మెల్సీ అంజిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి ఇంటిపై దాడి జరిగిన నేపథ్యంలో ఆయనను పరామర్శించేందుకు కామారెడ్డికి బయలుదేరిన అంజిరెడ్డిని ఆదివారం సంగారెడ్డి జిల్లా రామచంద్రాపురంలోని స్వగ్రామంలో పోలీసులు గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని, పోలీసుల తీరును తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ గుండాయిజం చేస్తూ ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తోందన్నారు. ఎమ్మెల్యేలకే భద్రత కల్పించలేని ప్రభుత్వం సామాన్య ప్రజలకు ఎలా రక్షణ ఇస్తుందని ప్రశ్నించారు.

పోలీసులు గృహనిర్బంధం చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ భయాన్ని బహిర్గతం చేస్తోందన్నారు. ప్రశ్నించే గొంతుకను చూసి ఎందుకు భయపడుతున్నారని నిలదీశారు. ప్రజల సమస్యలపై నిలబడే నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి అవమానమని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పిరికిపంద చర్యలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు

### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



పెబ్బేరు, ఫిబ్రవరి 22 (జనం సాక్షి): అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మిస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం పెబ్బేరు మున్సిపల్ పరిధిలో పదో వార్డులో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దంపతులకు పట్టు వస్త్రాలు అందించి అభినందించారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలన్న నెపంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక నిరుపేదలకు సొంత ఇంటి కల సహకారం అయిందని ఆనందం వ్యక్తం చేశారు. వారి మాటలతో అక్కడున్న వారంతా నవ్వులు చిందించారు. కార్యక్రమంలో పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదినీ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు విజయ వర్ధన్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, శివ సాయి, జములమ్మ, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం రంజిత్, దయాకర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 23న హెల్ప్ డెస్క్ ద్వారా ప్రజావాణి దరఖాస్తులు స్వీకరణ

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్, ఫిబ్రవరి 22 (జనం సాక్షి): 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో వాయిదా వేసిన ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 23వ తేదీ నుండి జిల్లాలోని ఆర్డీవో కార్యాలయాలతో పాటు తాసిల్దార్ కార్యాలయంలో యధావిధిగా కొనసాగుతుందని ఈ సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో హెల్ప్ డేస్ ద్వారా మాత్రమే ప్రజావాణి దరఖాస్తులు స్వీకరించిన జరుగుతుందని , మార్చి 02 వ తేదీ నుండి కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి యధావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. తమ సమస్యలపై దరఖాస్తులు ఆర్డీవో, మండల స్థాయిలో అందజేయవచ్చని తెలిపారు.

# ఉత్కంఠంగా కబడ్డీ

### ప్రీ క్వార్టర్ ఫైనల్లో అలవోక విజయంతో క్వార్టర్స్ చేరిన పేట జట్లు



మక్తల్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) మక్తల్ పట్టణంలో నిర్వహిస్తున్న సీఎం కప్ రెండవ ఎడిషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు నువ్వానేనా అన్న స్థాయిలో జరుగుతున్నాయి. పోటీలు చివరి అంకంకు చేరుకున్నాయి. ఆదివారం క్రీడాకారులను స్థానిక సిఐ రాంలాల్, ఎస్ ఐ భాగ్యలక్ష్మి రెడ్డి లు పరిచయం చేసుకుని ఆటగాళ్లు ఆటలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయజట్టు లో చోటు సంపాదించి అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి మంచిపేరు తీసుకొని రావాలని కోరారు. ప్రీ క్వార్టర్ ఫైనల్స్ లో నారాయణపేట పురుషుల జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి కామారెడ్డి జిల్లా టీం పై 45-33 పోయింట్ల తేడాతో విజయం సాధించి మిగతా9లో



## అలంపూర్‌లో కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి

– మర్యాదపూర్వకంగా కలిసిన అల్లంపూర్ ఎమ్మెల్యే విజయుడు, గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి

అల్లంపూర్ ఫిబ్రవరి 22 (జనం సాక్షి)
భారత ప్రభుత్వ భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖకు చెందిన కేంద్ర మంత్రి హెచ్.డి. కుమారస్వామి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అలంపూర్‌కు విచ్చేసిన సందర్భంగా, లిఅలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గద్వాల్ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ బీఎం సంతోష్, బి. జిల్లా ఎస్పీ.. పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో ముళ్ళపొదలు తొలగింపు



అల్లంపూర్ ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : అయిజ మున్సిపాలిటీ 1వ వార్డు స్మశాన వాటికలో కంప చెట్లు విపరీతంగా పెరగడంతో ప్రజలకు ఇబ్బంది అవుతుందని, ఒకటో వార్డు కౌన్సిలర్ కోరగా మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ సూచనల మేరకు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్లికార్జున్ రెడ్డి గారి ఆధ్వర్యంలో 1వ వార్డు కౌన్సిలర్ కె. తిరుమలేష్ మున్సిపల్ జీజదీలతో ముళ్ళపొదలను తొలగించారు. ఈ కార్యక్ర మంలో వార్డు ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గృహప్రవేశ వేడుకల్లో.. మున్సిపల్ చైర్మన్



అల్లంపూర్ ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గంలో, ఐజ పట్టణంలోని ఎక్లాస్పురం వాస్తవ్యులు, ప్రముఖ వాస్తు శాస్త్రజ్ఞులు అయినటువంటి నీలకంఠేశ్వరయ్య గారి నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి మున్సిపల్ చైర్మన్ సీఎం. సురేష్ తన కుటుంబ సమేతంగా హాజరై, నూతన గృహంలో అడుగుపెట్టిన నీలకంఠేశ్వరయ్య గారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు స్థానిక కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష




కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 22,(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల ప్రవేశ పరీక్షలు ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రారంభమ య్యాయి. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి లోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల కేంద్రంలో గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ప్రిన్సిపాల్ నాగమణి తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో మొత్తం 240 మంది విద్యార్థులు హాజరయ్యేలా పకడ్బంది ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గురుకుల ప్రవేశ పరీక్షలకు హాజరైన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించినట్లు ప్రిన్సిపల్ నాగమణి వివరించారు.

# డ్రిప్ ఫ్యాక్టరీ ప్రతాపరెడ్డి పరామర్శించిన ఎమ్మెల్సీ చల్లా



అల్లంపూర్ ఫిబ్రవరి 22 (జనం సాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణ కేంద్రంలో నిన్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రతాపరెడ్డి కొన్ని కోట్ల రూపాయల విలువైన పరమేశ్వర డ్రిప్ ఫ్యాక్టరీ పూర్తిగా మంటలో దగ్ధమైంది. ఈ దుర్ఘటన తెలుసుకున్న ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ శ్రీ చల్లా వెంకట్రామిరెడ్డి గారు ప్రతాపరెడ్డి ఇంటికి చేరుకొని, వారిని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ నుంచి ఏదైనా సహాయం అందేటట్లు సహాయ చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్సీ చల్ల వెంకటరామిరెడ్డి అన్నారు. తదనంతరం అలంపూర్ నియోజకవర్గంలో ఇలాంటి అగ్నిప్రమాదాలు పలుచోట జరిగాయి. ఇటువంటి సంఘటనలు మరోసారి జరగకుండా అరికట్టాలంటే అయిజ పట్టణ కేంద్రంలో అగ్నిమాపక శాఖ ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసేలా తగిన చర్యలు తీసుకుంటాను" అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ వైస్ చైర్మన్ మాల నర్సింలు టిఆర్ఎస్ మండల ఇన్చార్జి వాయిల రంగారెడ్డి అడ్వకేట్ వేమరెడ్డి. మాజీ ఎంపీపీ సీతారాం రెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్రెడ్డి, మిగతా వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## పలు శుభకార్యాలలో వడ్డేపల్లి శ్రీనివాసులు మున్సిపాలిటీ చైర్మన్ మంజుల ధర్మ

అల్లంపూర్ ఫిబ్రవరి 22(జనం సాక్షి)
వడ్డేపల్లి మండలం, జక్కిరెడ్డి పల్లె గ్రామంలో కి.శే. వెంకటస్వామి కుమారుడు శ్రీనివాసులు వెడ్స్ మల్లేశ్వరిల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కలుకుంట్ల గ్రామంలో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం నందు శాంతినగర్ కు చెందిన పెద్ద కురువ ఎర్ర నరసింహులు కుమారుడు సోమశేఖర్ వెడ్స్ మౌనికల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం. అక్కడి నుంచి అల్లంపూర్ చౌరస్తాలోని శ్రీ కన్వెన్షన్ నందు ప్రాగుటూరి గ్రామానికి చెందిన సింగరాజు మద్దిలేటి కుమారుడు కిరణ్ కుమార్ వెడ్స్ హేమలతల వివాహ వేడుకలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడ నుంచి కర్నూలు లోని బైరెడ్డి ఫంక్షన్ హాల్ నందు రాజోలి గ్రామ మాజీ సర్పంచ్ గోపాల్ కుమార్తె అనూష వెడ్స్ జగదీష్‌ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడ నుంచి వడ్డేపల్లి మునిసిపాలిటీ కేంద్రమైన శాంతినగర్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు కలుకుంట్ల గ్రామానికి చెందిన కి.శే. ఆర్డీఎస్ రామకృష్ణ గ కుమారుడు దేవేంద్ర ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై కాబోయే నూతన వధూవరును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడ నుంచి శాంతినగర్ లోని నాయకి మహేష్ గృహప్రవేశానికి హాజరై విందును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జక్కిరెడ్డి పల్లి సర్పంచ్ వెంకటేష్, మాజీ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి, అడ్వకేట్ సంజీవరెడ్డి, మాజీ కౌన్సిలర్ అజయ్ కుమార్ అయ్యన్న, డాక్టర్ భవాని, నాగేంద్ర, శ్రీకాంత్, శ్రీనివాస్, మహేష్ ఓ సురేష్, రాజు, రాజోలి యూత్ ఐకాన్ సాయి, నరేంద్ర, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో యువతి ఆత్మహత్య

కృష్ణ, ఫిబ్రవరి 22 (జనం సాక్షి): కృష్ణ మండలం హిందూపూర్ లో శనివారం 17 ఏళ్ల యువతి అనుమానస్పద స్థితిలో ఉరి వేసుకుని మృతి చెందింది. శనివారం సాయంత్రం అందాజు 7:30 గంటల సమయంలో హిందూపూర్ గ్రామానికి చెందిన 17 సంవత్సరాల బాలిక ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని మరణించినదనీ దీనిపై బాలిక బాబాయి మ్యాతరి ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్ఐ నవిద్ తెలిపారు.

## తాడూర్ కేజీబీవీ ఏఎన్ఎమ్ షాహిన్ సుల్తానాకు ఉత్తమ ఉద్యోగ పురస్కారం



నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని తాడూర్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఏఎన్ఎమ్‌గా విధులు నిర్వహిస్తున్న షాహిన్ సుల్తానాను నాగర్ కర్నూల్ డివిజన్ ఉత్తమ ఏఎన్ఎమ్‌గా ఎంపికై ప్రశంసలు అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల ఆరోగ్య సంరక్షణలో విశేష సేవలు అందిస్తున్నందుకు ఆమెకు ఈ గౌరవం లభించింది. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి కేజీబీవీ బాలికల "ల్యూమినస్ లీగ్ కేజీబీవీలు" ప్రేరణ కార్యక్రమంలో ఆమెను ఘనంగా సన్మానించారు. జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అమరేందర్, డిఇఓ రమేష్ కుమార్, కార్యాలయ కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్, జీసీడీవో శోభారాణి, ఫైనాన్స్ ఆఫీసర్ మధుసూదన్ రెడ్డి, మండల విద్యాధికారి త్యాగరాజు తదితరులు ఆమెకు ప్రశంసా పత్రం అందజేసి అభినందనలు తెలిపారు. కేజీబీవీలో చదువుతున్న బాలికల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, యుక్తవయస్సు బాలికల వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, ఆరోగ్య సమస్యలను నిరంతరం పర్యవేక్షించడం, అవసరమైన సమయంలో తక్షణ వైద్య సహాయం అందించడం వంటి అంశాల్లో షాహిన్ సుల్తానా విశేష కృషి చేస్తున్నారని అధికారులు తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువులో చురుకుదనం పెరుగుతుంది అనే నమ్మకంతో ఆమె ఎల్లప్పుడూ పాఠశాలలో అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. షాహిన్ సుల్తానా ఉత్తమ ఏఎన్ఎమ్‌గా ఎంపిక కావడం పట్ల కేజీబీవీ విద్యార్థినులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ గుర్తింపు తనకు మరింత బాధ్యతను కలిగించిందని, భవిష్యత్తులో కూడా విద్యార్థినులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటానని సన్మానితురాలు షాహిన్ సుల్తానా తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాలయ ప్రత్యేక అధికారి విజయతో పాటు సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## గద్వాల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గంజిపేట శంకర్‌కు ఆత్మీయ సన్మానం



అల్లంపూర్ ఫిబ్రవరి 22(జనం సాక్షి) జోగులాంబ గద్వాల జిల్లా మున్సిపల్ ఎన్నికలలో ఆరోసారి గెలుపొంది వైస్ చైర్మన్ పదవి దక్కించుకున్న గద్వాల గంజిపేట శంకర్‌కు ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు మొన్న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన మేడికొండ సర్పంచ్ లైజమ్మ శ్రీ అశోక్ గద్వాల మున్సిపల్ వైస్ చైర్మన్ గంజిపేట శంకర్ వారి స్వగృహంలో ఆత్మీయ సన్మానం చేసి అభినందనలు జరిపారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రజల మధ్య ఉండి వారి సమస్యల పట్ల పోరాడుతాడని సర్పంచ్ దంపతులు అన్నారు. కార్యక్రమంలో జోగులాంబ గద్వాల జిల్లా ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు ఐజ ఆంజనేయులు మాదిగ, మేడికొండ ప్రశాంత్ పాల్గొన్నారు.

# మంత్రి వాకిటి అండతో 16 వార్డు అభివృద్ధికి కృషి..

## మున్సిపల్ వార్డు కౌన్సిలర్ అల్లూరి పావని



మక్తల్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి)
తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక డెయిరీ క్రీడా మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ఆశీస్సులతో మఖ్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని వార్డు కౌన్సిలర్ అల్లూరి పావని తెలిపారు. డిగ్రీ చదువుతున్న తనకు వార్డు కౌన్సిలర్ టికెట్ ఇవ్వడంతో పాటు తన విజయానికి అన్ని విధాలా సహకరించిన మంత్రి వాకిటి శ్రీహరికి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో యువతకు పెద్దపీట వేసి, అందరి విజయానికి తోడ్పాటు అందించిన మంత్రి వాకిటి శ్రీహరి చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. మఖ్తల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అయిన తన తండ్రి రవికుమార్ సేవలను గుర్తించి తనకు టికెట్ ఇచ్చారని, ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. గత పదేళ్లుగా బీఆర్ఎస్ పాలనలో పట్టణ అభివృద్ధి కుంటు పడిందని వార్డు కౌన్సిలర్ అల్లూరి పావని విమర్శించారు. 16వ వార్డులో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్న చందంగా తయారైందని వాపోయారు. సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మౌలిక సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీసీ రోడ్లు ప్రారంభించామని, డ్రైనేజీలు, ఇతర మౌలిక సదుపాయాలు సైతం కల్పిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వాకిటి శ్రీహరి, స్థానిక వార్డు నాయకులు, కార్యకర్తలు అందరి సహకారంతో వార్డు అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటు పడుతున్న మంత్రి వాకిటి శ్రీహరికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు.



## వైద్య శిబిరం విజయవంతం

మక్తల్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి) : మక్తల్ మండలంలోని మంథన్ గోడ్ గ్రామంలో విశ్వ మానవతా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ కే రాజేందర్ గౌడ్ హజరారయ్యారు. గత 32 సంవత్సరాలుగా ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్న ఈ సంస్థ గ్రామ ప్రజలకు హోమియోపతి వైద్యం, ఆరోగ్య అవగాహన కల్పించారు. యోగా అనంతరం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కీళ్ల నొప్పులు, మధుమేహం, బీపీ, ఆస్తమా, పక్షవాతం, స్త్రీల వ్యాధులు, పిల్లల ఆరోగ్య సమస్యలకు నిపుణులైన హోమియోపతి వైద్యులు చికిత్స అందించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఆరోగ్య సమస్యలను తెలియజేసి సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వ మానవతా సమితి సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగాగురుకుల ఎంట్రన్స్ పరీక్ష

మల్దకల్ ఫిబ్రవరి 22 (జనంసాక్షి)
మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఆదివారము గురుకుల 7వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించినతెలంగాణ గురుకుల కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (టీజీసెట్)-2026 ప్రశాంతంగా జరిగినట్లు చేసినట్లు చీఫ్ సూపర్డెంట్ విజయలక్ష్మి, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ సురేష్ రావు తెలిపారు. ఆదివారం జరగనున్న ఈ పరీక్ష కు 262 మంది విద్యార్థులు గాను 2 44 విద్యార్థులు హాజరైనట్లు వారు తెలిపారు. ఉదయం 11:00గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు పరీక్ష జరిగింది. మల్దకల్ ఎస్సై కొండా శ్రీహరి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుండి అనేక మంది విద్యార్థులు పరీక్ష రాయడానికి తరలివచ్చారు.

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

వీపనగండ్ల, ఫిబ్రవరి 23 (జనం సాక్షి)
వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామానికి చెందిన నాగశేషి కుమారుడు బోరెల్లి రమేష్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానిక ఎస్సై కే. రాణి తెలిపిన వివరాల మేరకు రమేష్ ఆరు సంవత్సరాల నుండి భార్యా పిల్లలనుంచి విడిపోయి జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్నట్లు తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.





## రామచంద్రరావు అరెస్ట్ అక్రమం

కృష్ణ, ఫిబ్రవరి 22 (జనం సాక్షి): బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్టు అక్రమమని అరెస్టును బీజేపీ కృష్ణ మండల అధ్యక్షుడు, మాజీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు, నల్లే నర్సప్ప, జి శ్రీనివాసులు,దండు రాఘవేంద్ర, నాయకులు తీవ్రంగా ఖండించారు. సొంత పార్టీ ఎమ్మెల్యేల కు సంఘీ భావం తెలిపేందుకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు వెళ్ళడం నేరమా.. అని ప్రశ్నించారు. బీజేపీని అణిచివేసే కుటిల ప్రయత్నం అధికార కాంగ్రెస్ చేస్తుందని అన్నారు. బీజేపీ నేతలను, కార్యకర్తలను అక్రమ అరెస్టులు చేసి, నిర్బంధించడం హేయ మైన చర్యగా భావిస్తున్నాం అని అన్నారు. కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యేకు మద్దతుగా సంఘీభావం తెలిపేందుకు వెళ్తే రాష్ట్ర ప్రభుత్వానికి అంత ఉలికి పాటు ఎందుకు అని ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని రాష్ట్రంలో నిర్బంధపు పాలన రేవంత్రెడ్డి కొనసాగిస్తున్నారనీ మండిపడ్డారు. కామారెడ్డి ప్రజలు అన్ని గమనిస్తున్నారనీ సరైన సమయంలో బుద్ధి చెబుతారనీ హెచ్చరించారు.

## మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**బైరాపూర్ గ్రామ సర్పంచ్ - తిరుగుడు మంజూల రాజు యాదవ్**

వెల్దండ ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :
నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం పరిధిలోని బైరాపూర్ గ్రామపంచాయితీలో రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న మహిళ సంఘం భవనానికి సర్పంచ్ తిరుగుడు మంజుల రాజు యాదవ్ సమక్షంలో మహిళా సమైక్య భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహిళా సమైక్య భవనాలు మహిళా సంఘాలు సమావేశాలు నిర్వహిం చుకోవడానికి ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తలారి లక్ష్మీదేవి జంగయ్య, గ్రామ సెక్రెటరీ మురారి చారి, వార్డు సభ్యులు గోరటి నరసింహ, కంఠం సంతోష, కుడుముల ఈరమ్మ, తోటపల్లి లక్ష్మమ్మ, గుడ్లనరం రమేష్, భరత్, మహిళా సంఘం అధ్యక్షురాలు యాదమ్మ, కల్వ సునీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరంజన్, భగవంతు, శేఖర్, అయోధ్య, శ్రీకాంత్, అమృతయ్య తదితరులు పాల్గొన్నారు.





## బాధితులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్

కల్వకుర్తిరూరల్,ఫిబ్రవరి 22,(జనం సాక్షి): కల్వకుర్తి మండలం ఎల్లికట్ట గ్రామానికి చెందిన బాల్ చెన్నయ్యకు సీఎం రిలీఫ్ పండు ఇవ్వడం జరిగింది. వివరాలు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఒక వరమని ఎలికట్ట సర్పంచ్ అన్నారు.ఎలికట్ట గ్రామానికి చెందిన కంఠం బాల్ చెన్నయ్య కు మంజూరైన 27 వేల రూపాయల విలువైన చెక్కును సర్పంచ్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారు ప్రభుత్వం అందించే ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కు,తలకొండపల్లిమాజీ జెడ్పిటిసి సభ్యులు ఉప్పల వెంకటేశుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కేశవులు,దారముని గణేష్ తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో ఇష్టానుసారం పోస్టులు పెడితే చర్యలు తప్పవు




ఊర్కొండ ఫిబ్రవరి 22, ( జనం సాక్షి )
సోషల్ మీడియాలో ఇష్టానుసారం వ్యక్తిగత దూషణలు, దాడులను ప్రేరేపించే విధంగా ఎవరైనా పోస్టులు పెట్టిన, వాటిని షేర్ చేసిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఊర్కొండ ఎస్సై కృష్ణదేవ తెలిపారు. సోషల్ మీడియా వినియోగదారులను ఎవరైనా దూషించినట్లయితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కానీ దాడికి ప్రతి దాడి లాగా స్పందించి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని, సోషల్ మీడియా ఎప్పటికప్పుడు పరిశీలనలో ఉంటుందని అందువలన సోషల్ మీడియా వినియోగదారులు జాగ్రత్తగా వ్యవహరించాలని హెచ్చరించారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ రాజ్య సభ సభ్యులు

శ్రీరంగాపూర్ ఫిబ్రవరి 22 జనం సాక్షి
శ్రీరంగాపూర్ మండలం పరిధిలోని జానం పేట గ్రామానికి చెందిన మాధవ రెడ్డి గారి అన్న కుమారుడు, కిషోర్ కుమార్ రెడ్డి ఆహ్వానం మేరకు కార్తీక్ కుమార్ రెడ్డి, పావని నూతన వధూవరులను మాజీ రాజ్యసభ సభ్యులు రావులచంద్రశేఖర్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులను అక్షింతలు వేసి దీవించిన ఆయన, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థలో వివాహం అనేది ఒక పవిత్రమైన బంధం. నూతన దంపతులు అన్యోన్యంగా ఉంటూ, సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని, పాత మిత్రులు, కార్యకర్తల కుటుంబ వేడుకల్లో పాల్గొనడం ఎప్పుడూ సంతోషాన్నిస్తుందన్నారు. అనంతరం వధూవరుల తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులతో కలిసి ఆయన కొద్దిసేపు ముచ్చటించారు. అనంతరం పార్టీ శ్రేణులు కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు స్థానిక మండల పట్టణ అధ్యక్షులు వనం రాములు దిలీప్ రెడ్డి బిఆర్ఎస్ ముఖ్య నాయకులు శంకర్నాయుడు రాజశేఖర్ సాయినాథ్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.





## శోభాయమానంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

**– హాజరైన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి**
**– తంగేడపల్లి శివయోగి శివాచార్య మహాస్వామి**

సదాశివాపేట పిబ్రవరి 22 (జనం సాక్షి)
సదాశివాపేట పట్టణంలోని తుల్జాసింఘ్ భాగ్‌లో గల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున ఆలయంలో పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం శోభాయమానంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం ఊరేగింపుగా శ్రీరామ కళామందిరము, శ్రీచెన్న బసవేశ్వర మందిరము, శ్రీ గడిమైసమ్మ మందిరము, శ్రీదుర్గ భవాని మందిరము మీదుగా శ్రీ భ్రమరాంభ మల్లిఖార్జునస్వామి మందిరం చేరుకోని పెద్ద సంఖ్యలో హాజరైన భక్తుల సమక్షంలో ఆలయ పురోహితులు మడుపతి బసవరాజ్ స్వామి ఆధ్వర్యంలో కళ్యాణమే నిర్వహించారు. పూర్వ విద్యార్థుల మిత్రబృందం (1983–84) ప్రభుత్వ జూనియర్ కళాశాల, సదాశివపేట ఆధ్వ ర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి టీజీ ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, తంగడపల్లి ఆశ్రమ పీఠాధిపతి శివయోగి శివాచార్య మహాస్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరై నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సదాశివపేట మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ,తుమ్మల పల్లి పృధ్విరాజ్ భక్తులు పాల్గొన్నారు.

## సంఘాన్ని బలోపేతం చేస్తా

**– సంఘ వైస్ ప్రెసిడెంట్ నాగరాజు**



చిన్నశంకరంపేట ఫిబ్రవరి 22 (జనం సాక్షి)
ఐపీఎల్ అపోలో ట్యూబ్ లిమిటెడ్ వడియారం శివారులో పరిశ్రమలో యూనియన్ బి ఎం ఎస్ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఆర్ శీను ఆధ్వర్యంలో నూతన కమిటీ మీటింగ్ ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది. కే భాను ప్రసాద్ స్టోర్ వైస్ ప్రెసిడెంట్, డి నాగరాజు సెంట్రింగ్ వైస్ ప్రెసిడెంట్ జి వెంకటి ప్రొడక్షన్ ఆఫీస్ సెక్రటరీ, జి రాజు ఎలక్ట్రికల్ ఈసీ మెంబర్, ఆర్ యాదగిరి సెట్టింగ్ ఈసీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బిఎంఎస్ జిల్లా జనరల్ సెక్రెటరీ కుళ్ళ నర్సింలు జిల్లా జయం సెక్రెటరీ కుంట రాజు కుమార్, కార్మికులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంత ప్రయాణానికి చింత

వెల్దండ ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :
వెల్దండ మండలం మహాత్మా గాంధీ కాలనీ తండా నుంచి పోతేపల్లికి వెళ్లే మట్టి రోడ్డుపై కల్వర్టు దగ్గర పెద్ద గొయ్యి ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా పట్టించుకునే నాధుడే లేడు. దానికి మరమతులైన చేయక రోజురోజుకు గోతి పెద్దదవుతూ వాహనదారుల పాలిట ప్రమాదకరంగా మారుతుంది. రాత్రిపూట వచ్చే వారి ప్రాణాలకు మక్కువ పరిణమించింది. ఇప్పటికే ఇక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి. పలుమార్లు ద్విచక్ర వాహనదారులు ఇక్కడ పడిపోయి గాయపడ్డారు. రైతులు తమ పశువులను తోలుకేలుతున్న సమయంలో వాటి కాళ్లు గోతిలో ఇరుక్కుంటాను అని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. కోతి వద్ద మరమ్మతులు చేపట్టాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయినా ఫలితం లేకపోయిందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. నూతనంగా గెలిచిన సర్పంచ్ రోడ్డు గొయ్యిని పూడ్చివేస్తారని నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.



# బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు





తూప్రాన్, ఫిబ్రవరి22 ( జనం సాక్షి ): తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రాఘవేంద్ర గౌడ్, కౌన్సిలర్లు ఆదివారం వేద బ్రాహ్మణుల సమక్షంలో పదవి బాధ్యత స్వీకరించారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సీటుపై ఆసీనులయ్యారు అనంతరం భామనులు వేదమంత్రాలు ఆశీర్వచనం ఇచ్చారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొక్కొండ సమతా కాశిరెడ్డి రాథోడ్ రాధిక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రజిని రాఘవేంద్ర గౌడ్ సన్మానించారు. గీత స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు, వెంకట్ గౌడ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాబుల్ రెడ్డి చైర్మన్ ను సన్మానించారు.



## కోహెడలో ఉచిత వైద్య శిబిరం



కోహెడ ఫిబ్రవరి 22:( జనంసాక్షి ): మండల కేంద్రం లోని గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం సమత హాస్పిటల్ వారి సౌజన్యంతో డాక్టర్ సమత గైనికాలజిస్ట్ ఆధ్వర్యంలో బాలవికాస మహిళా అభివృద్ధి పథకం ద్వారా సమత హాస్పిటల్ స్టాఫ్ నర్స్, హాస్పిటల్ సిబ్బందితో కలిసి ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ముందుగా స్థానిక సర్పంచ్ బందెల సుజాత – బాలకిషన్ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ కందాల వెంకటేష్ అలాగే పాలకవర్గ సభ్యులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం హాస్పిటల్ వారు వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి మందులు కూడ అందజేశారు.

## న్యాల్ కల్ మండల అభివృద్ధికి ఎంపి పెద్దపీట

**రూ:50 లక్షలను మంజూరు చేసిన షెట్కార్**

**మంత్రి చొరవతో న్యాల్ కల్ ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి రూ;15 లక్షలు**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్ రెడ్డి**



న్యాల్ కల్, ఫిబ్రవరి 22, (జనం సాక్షి) : జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ న్యాల్ కల్ మండల అభ్యున్నతికి మరో మారు అధిక ప్రాధాన్యత ఇచ్చారని, మండలానికి తాజాగా రూ:50 లక్షలను మంజూరు చేయడం జరిగిందని, న్యాల్ కల్ లోని ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ కృషితో రూ:15 లక్షలు మంజూరు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి భాస్కర్ రెడ్డి ఆదివారం ఓ ప్రకటనలు తెలిపారు. 2025 – 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మంజూరైన నిధులతో.. మండలంలోని ఆయా గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు, వీధి దీపాల ఏర్పాట్లు, బోరు బావులు, తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు త్వరలోనే పనులను ప్రారంభించినట్లు స్పష్టం చేశారు. మండల పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో త్వరలోనే పనులను ప్రారంభించినట్లు తెలిపారు. మండలానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి రూ:65 లక్షలను మంజూరు చేయడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిరణ్ కుమార్ గౌడ్, మండల సహకార సంఘాల తాజా మాజీ చైర్మన్లు సిద్ది లింగయ్య స్వామి, జగన్నాథ్ రెడ్డి, మండలంలోని పలువురు తాజా సర్పంచులు, నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ భూమిని రక్షించాలి

**తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రాము మాదిగ**

వీపనగండ్ల, ఫిబ్రవరి 22 (జనం సాక్షి)
వీపనగండ్ల మండల కేంద్రంలోని సర్వేనెంబర్ 721 లో గల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుండి రక్షించాలని తెలంగాణ దండోరా వ్యవస్థాపకులు మీసాల రాము మాదిగ అధికారులను కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 50 సంవత్సరాల కిందట గ్రామ ప్రజలు 721 సర్వేనెంబర్ లోని 16 ఎకరాల 20 కుంటల భూమి ప్రజలు ప్రభుత్వానికి ఇచ్చినట్లు గుర్తు చేశారు. గతంలో పనిచేసిన అధికారులు భూమి కబ్జా అవుతున్న పట్టించుకోకపోవడంతో కొంత భూమిని కబ్జా చేశారని అన్నారు. గతంలో గ్రామపంచాయతీ ఆదేశానుసారం సర్వేనెంబర్ లోని కొంత భూమిని ఆర్టీసీ బస్టాండ్ లేకపోవడంతో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి కొంత భూమిని కేటాయిస్తూ తీర్మానం చేసినట్లు గుర్తు చేశారు. బస్టాండ్ ఆవరణ చుట్టూ ప్రజలు వ్యాపారం నిర్వహించుకోవడానికి వెసులుబాటుగా కొంత స్థలాన్ని కేటాయించినట్లు అన్నారు. 721 సర్వే నెంబర్ లోని మిగతా భూమి కబ్జా కాకుండా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేకపోతే గ్రామ ప్రజలను సేకరించి ఉద్యమం చేస్తానని అన్నారు. రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ భూమిని రక్షించి కాపాడాలని అన్నారు.



# ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే





వనపర్తి బ్యూరో ఫిబ్రవరి 22 జనంసాక్షి

వనపర్తి నియోజకవర్గం అడ్డాకల్ మండలం కన్మనూరు గ్రామానికి చెందిన మీనిగ బాలయ్య నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురవడంతో కాలు విరిగిపోయింది. ఈ క్రమంలో ఆదివారం కన్మనూరు గ్రామానికి వెళ్లిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న బాలయ్యను పరామర్శించి ఆరోగ్య విషయాలు తెలుసుకున్నారు. ఇబ్బంది ఏమీ లేదని తనకు భరోసాగా నేనుంటానని ఎమ్మెల్యే బాధితుడికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు. మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వనపర్తి నియోజకవర్గం అడ్డాకుల మండలం పెద్ద మునగాళ్ చేడ్ గ్రామంలో 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మహిళా సమాఖ్య భవన నిర్మాణాలకు ఆదివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి భూమి పూజ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందని ఐదేళ్ల కాలంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే చెప్పారు. గ్రామ గ్రామాన మహిళల అభివృద్ధి కోసం మహిళా సమైక్య భవనం నిర్మాణాలు చేపడతామని గ్రామాలలో మహిళా సంఘం భవన నిర్మాణాల కోసం తీర్మానాలు చేసి ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద మునగల్చేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్దలు పార్టీ శ్రేణులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**తాటిపాముల తండాలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే**

శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామ అనుసంధాన తండాలో భాగ్యమ్మ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మొట్టమొదటిసారిగా తమ తండాకు వచ్చిన ఎమ్మెల్యే కి తండావాసులు డప్పు వాయిద్యాల మధ్యన సాంప్రదాయ నృత్యాలు చేస్తూ పూలవర్షం కురిపిస్తూ ఎమ్మెల్యేకి ఘనంగా స్వాగతం పలికారు.



అనంతరం భాగ్యమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులకు నూతన వస్త్రాలను అందించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా భాగ్యమ్మ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మాకు సొంత ఇల్లు లేదని, అడవి ప్రాంతంలో ఉండే మా ఇంట్లోకి పాములు తేళ్లు వస్తున్నాయని ఇల్లు మంజూరు చేయాలని గత ప్రభుత్వంలో పదేపదే మాకు ఇల్లు ఇప్పించండి అని మొరపెట్టుకున్న అధికారులు ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిందని 5 లక్షల రూపాయలు రావడంతో తాము నూతన గృహాన్ని నిర్మించుకొని నేడు గృహప్రవేశం చేసుకుంటున్నామని భాగ్యమ్మ తెలిపింది. నిరుపేదల సొంత ఇంటి కల నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలకు హాజరవుతూ ఆ ఇంటి పెద్ద కొడుకుల దంపతులకు నూతన వస్త్రాలు అందిస్తున్న వనపర్తి శాసనసభ్యులు గౌరవ మేఘారెడ్డి గారికి భాగ్యమ్మ కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామసులతో మాట్లాడారు ఈ సందర్భంగా వారు తండా అభివృద్ధికి కావలసిన పలు అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన సంవత్సరం లోపల మీ తండాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగపురం మండల నాయకులు, తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**నిశ్చితార్థానికి హాజరైన ఎమ్మెల్యే**

వనపర్తి నియోజకవర్గం అడ్డాకల్ మండలం పెద్ద మునగల్చేడు గ్రామానికి చెందిన ఆంజనేయులు లక్ష్మీల కూతురు ఉమా నిశ్చితార్థానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. నిశ్చితార్థం అనే తంతు జరిగిందంటే సగం పెళ్లి అయిపోయి నట్లుగా పెద్దలు భావిస్తారని ఈ నిశ్చితార్థ తంతు ను కూడా ప్రస్తుతం పెళ్లి వేడుకతో సమానంగా నిర్వహించడం శుభ సూచకమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా నిశ్చితార్థ వేడుకను ఘనంగా నిర్వహించిన పెళ్లికూతురు తల్లిదండ్రులు ఆంజనేయులు లక్ష్మీ లను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు పకాడి సురేష్ విరాళం



వెల్దండ ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :

వెల్దండ మండలంలోని బొల్లంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని చల్లపల్లి గ్రామంలో విగ్రహ ఆవిష్కరణకు అడుగులు పడుతున్నాయి. ఇందులో భాగంగా చల్లపల్లి గ్రామానికి చెందిన పకాడీ సురేష్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కొరకు చందా రూ.5016/-రూపాయలు విరాళం కమిటీ సభ్యులు కొమ్ము రవి, పడాల పర్వతాలు, కొమ్ము పర్వతాల గార్ల ఆధ్వర్యంలో తనే మొదటి చందాను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు, గ్రామ యువకులు సురేష్‌కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ నిత్యజీవితంలో మనం ఎన్నో రకాల ఖర్చులు చేస్తూ ఉంటాం.. మానవజాతి మనగడకు.. సమాజంలో ప్రతి మనిషి గౌరవంగా, తలెత్తుకు తిరుగేలా, తన కుటుంబాన్ని మొత్తాన్ని వదులుకొని, ప్రజలే తన కుటుంబం అనుకొని నిరంతరం ప్రజల కొరకు తన రక్తాన్న ంత ధారవోశిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తన వంతుగా సహకరించినందుకు సంతోషంగా ఉందన్నారు.



## దేవాలయం నిర్మాణాలకు భూమి పూజ

అమీన్పూర్, ఫిబ్రవరి 22 (జనం సాక్షి) : పటాన్చెరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరిలో భక్తి భావం పెంపొందించేందుకు నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని గండి గూడెం కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన శివ పంచాయతం రామా లయం, ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణాలకు ఆదివారం ఉదయం ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో దేవాలయాల నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తున్నా మన్నారు. ప్రతి ఒక్కరూ ధర్మం పట్ల నిబద్ధతగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, జిన్నారం మాజీ జెడ్పీటిసి బాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్, నగేష్, శ్రీకాంత్, ఉపేందర్, కృష్ణ, రాములు, గోపాల్, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా రామచంద్రాపురం పోచమ్మ తల్లి వార్షికోత్సవం..



రామచంద్రాపురం, ఫిబ్రవరి 22(జనంసాక్షి) : రామచంద్రాపురం మండలం శ్రీనివాస్ నగర్ కాలనీలోని ఉన్న పోచమ్మ తల్లి గోల్డెన్ టెంపుల్ 5వ వార్షికోత్సవం వేడుకలు ఆదివారం భక్తి శ్రద్దల మధ్య ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య హాజరై పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ ప్రజలు, కాలనీ వాసులు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థిం చారు. కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ కావలి శ్రీరాములు పాల్గొన్నారు. అలాగే దేవాలయ కమిటీ అధ్యక్షులు కావలి సంజీవ, ఉపాధ్యక్షులు రమేష్, జనరల్ సెక్రటరీ నాగేశ్వరరావు, ట్రెజరర్ బ్యాగరి నర్సింగ్, సభ్యులు కావలి నగేష్ తదితరులు అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కాచిరెడ్డిపల్లి పెద్దలు జంగారెడ్డి వారి మిత్రబృందం సహా అనేక మంది భక్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు. వేడుకలు భక్తి వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

వార్షికోత్సవ వేడుకలకు హాజరైన మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య

## పారిశుధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

గద్వాల టౌన్ ఫిబ్రవరి 22 జనంసాక్షి

తెల్లవారుజామున గద్వాల పట్టణంలోని మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి, నర్సింహులు యాదవ్ పలు వార్డులలో పారిశుధ్య పనులను ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త తరలింపు రెగ్యులర్‌గా జరగాలని,పారిశుధ్య ఇన్‌స్పెక్టర్ రెగ్యులర్‌గా వార్డు లను తనిఖీ చేయాలని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో అవెన్యూ ప్లాంటేషన్ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు.





## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య**

నారాయణపేట ఫిబ్రవరి 22 (జనం సాక్షి):
రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని ట్రాఫిక్ ఎస్సై కృష్ణ చైతన్య అన్నారు. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సావర్కర్ చౌరస్తా వద్ద ట్రాఫిక్ ఎస్ఐ శ్రీ కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి వాహనదారుడి బాధ్యత ఎంతో ముఖ్యమని తెలిపారు. చిన్నపాటి నిర్లక్ష్యం కూడా ప్రాణాంతక ప్రమాదాలకు దారితీస్తుందని, అందుకే ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అది కేవలం చలానాల భయంతో కాకుండా ప్రాణ రక్షణ కోసం అని చెప్పారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించడం తప్పనిసరి అని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. వాహనదారులు అవసరమైన పత్రాలు -- డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ -- తమ వద్ద ఉంచుకోవాలని తెలిపారు. ప్రజలు పోలీసు శాఖతో సహకరించి రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ముందుకు రావాలని ట్రాఫిక్ ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు,ఎచ్ సి గోవింద్, వాహనదారులు తది తరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర చీఫ్ రామచంద్రరావు అరెస్ట్ అక్రమం

**మండల బిజెపి అధ్యక్షుడు అశోక్ గౌడ్**



నారాయణపేట ఫిబ్రవరి 22 (జనం సాక్షి): బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్టు అక్రమమని అరెస్టును బీజేపీ మాగనూర్ మండల అధ్య క్షుడు అశోక్ గౌడ్ ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలకు సంఘీ భావం తెలిపేందుకు రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు వెళ్ళడం నేరమాఅని ప్రశ్నించారు. బీజేపీని అణిచివేసే కుటిల ప్రయత్నం అధికార కాంగ్రెస్ చేస్తుందని అన్నారు. బీజేపీ నేతలను, కార్య కర్తలను అక్రమ అరెస్టులు చేసి, నిర్బంధించడం హేయమైన చర్యగా భావిస్తున్నాం అని అన్నారు. కార్యకర్తలకు అండగా ఎమ్మెల్యేకు మద్దతుగా సంఘీభావం తెలిపేందుకు వెళ్తే రాష్ట్ర ప్రభుత్వానికి అంత ఉలికి పాటు ఎందుకు అని ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని రాష్ట్రంలో నిర్బంధపు పాలన రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రజానీకం,కామారెడ్డి ప్రజలు అన్ని గమనిస్తున్నారనీ సరైన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## లింగాయత్ సమాజ్ కాన్సిలర్లను సన్మానించిన సంఘం సభ్యులు

జహీరాబాద్,ఫిబ్రవరి 22 (జనం సాక్షి)
జహీరాబాద్ పట్టణంలో నూతనంగా ఎన్నికైన వీరశైవ లింగాయత్ సమాజ్ కు చెందిన కాన్సిలర్లను పట్టణ సమాజ్ సభ్యులు సన్మానించారు. ఆదివారం నాడు పట్టణంలోని లింగాయత్ సమాజ్‌కు చెందిన కాన్సిలర్లను అనుభవమంటపంలో సమాజ్ పెద్దలు సత్కరించారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన కాన్సెలర్ మజ్జిగ సుజిత విశ్వేశ్వర్, నామ శ్రవంతి కిరణ్,శేరి అన్నపూర్ణ, కాంగ్రెస్ పార్టీకి చెందిన గున్నెల్లి కవిత అశోక్‌లను పట్టణ సమాజ్ అధ్యక్షులు రాజ్ కుమార్ షెట్కార్,కార్యదర్శి రేకుల్గి సుభాష్,అక్కనబెళగ సభ్యులు సన్మానించారు. పట్టణంలోని లింగాయత్ సమాజానికి చెందిన 4 మంది కాన్సిలర్లలో లింగాయత్ సమాజానికి చెందినవారు కావడం విశేషం. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టణంలోలో లింగాయత్ సమాజానికి పలు నిధులను కేటాయించడం వల్లే లింగాయతులు బిఆర్ఎస్‌కు పెద్ద ఎత్తున మద్దత్తు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో సమాజ్ పెద్దలు మడపతి బస్వారాజ్,అప్పారావు గున్నెల్లి,సంగప్ప అశోక్ బషెట్టి,ఉల్లిగడ్ల శేఖర్,మజ్జిగ సిద్దేశ్వర్,శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ఖిల్లా ఇంటర్ విద్యార్థులకు స్టడీ స్కిల్ పరీక్ష, ఇంటర్వ్యూస్




ఖిల్లా ఘనపురం, 22 ఫిబ్రవరి, (జనం సాక్షి):
ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఆదివారం విద్యార్థులకు స్టడీ స్కిల్, ఇంటర్వ్యూస్ లను ఖిల్లా సేవ సమితి హేటిరో సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పరీక్షలలో దాదాపు నలభై మంది విద్యార్థులు పాలొన్నారు. వీరిలో అరుగురు విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. ఉత్తీర్ణులు ఆయన విద్యార్థులకు ఇంటర్ పూర్తి అవగానే డిగ్రీలో మొదటి సంవత్సరం నుండి మూడవ సంవత్సరం వరకు ఉచితంగా చదువు వాటి ఖర్చులను హేటిరో సంస్థ స్పాన్సర్ చేస్తుందని, అలాగే ప్రతి నెల స్టేఫండ్ రూపంగా ఒక్కొక్కరికి 12,500 రూపాయలను సంస్థ ద్వారా విద్యార్థులకు అందిస్తామని ఖిల్లా సేవ సమితి సభ్యులు రాగిరి పెద్ద రాజు, గోపాల్ తెలిపారు. అనంతరం రాగిరి రాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి కలిగి ఉండాలని స్టడీస్ స్కిల్సో ముందుండాలని ఘనపురం మండల విద్యార్థులకు వారి భవిష్యత్తు చదువు కోసం హేటిరో సంస్థ ఎచ్, ఆర్ జయ ప్రకాష్ మధుసూదన్ వారు ముందుకొచ్చి విద్యార్థుల చదువు పట్ల సహాయం చేస్తూ వారిని ప్రోత్సాహించటం గొప్ప విషయం అని అన్నారు. అలాగే విద్యార్థుల తరపున స్థానిక మండల ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలిపారు. ఖిల్లా సేవా సమితి వ్యవస్థాపకులు రాగిరి పెద్దరాజు, కోరికల గోపాల్, కుంచారపు శివకుమార్, మ్యాతరి దాసు, కుమ్మరి జీవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం నేత రేపల్లె దేవదాసును పరామర్శించిన సీపీఎం రాష్ట్ర కార్యదర్శి



అల్లంపూర్ ఫిబ్రవరి 22(జనం సాక్షి)
అల్లంపూర్ పట్టణానికి చెందిన. సిపిఎం రేపల్లె దేవదాసు గత కొంతకాలంగా అనారోగ్యంతో. కర్నూల్ కేర్ కామినేని ఆసుపత్రిలో బ్రెయిన్ స్టోక్‌తో వైద్యం పొందుతున్న జోగులాంబ గద్వాల జిల్లా సీపీఎం నాయకుడు రేపల్లె దేవదాసును ఆదివారం సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు శ్రీరామ్ నాయక్,ఎ కిలె గోపాల్, ఎండి జబ్బార్, జిల్లా కార్యదర్శులు ఏ.వెంకటస్వామి, జిల్లా నాయకులు జి.రాజు, సీపీఎం పట్టణ కార్యదర్శులు రాముడు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ కౌన్సిలర్లు అభినందించిన ఎస్ఆర్ రెడ్డి

నారాయణపేట ఫిబ్రవరి 22(జనం సాక్షి):
నారాయణపేట మున్సిపాలిటీలో విజయం సాధించిన బిఆర్ఎస్ ఇద్దరు కౌన్సిలర్లను ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డి అభినందించారు. పార్టీ కార్యాలయంలో 3 వార్డు కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ భీమయ్య,7వ వార్డు కౌన్సిలర్ భరత్‌లను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ రెడ్డి మాట్లాడుతూ గెలిచిన ఇద్దరు కౌన్సిలరులు పట్టణ అభివృ ద్ధిలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయ్ సాగర్,ప్రతాప్ రెడ్డి,జగదీశ్,బోయ లక్ష్మణ్, రాంరెడ్డి,సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# రెండు నెలల చిన్నారిని మృతి, కాంగ్రెస్ అగ్ర నాయకుల దాడి





నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 22 (జనంసాక్షి):
నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన స్వామి జాతరలో కాంగ్రెస్ సర్పంచ్, అగ్రనాయకులు దాడిలో మృతి చెందిన రెండు నెలల చిన్నారి కుటుంబసభ్యులను మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పరామర్శించారు. తక్షణ సాయంగా 1 లక్ష రూపాయలు, గృహ నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని ప్రకటించారు. కాంగ్రెస్ రౌడీల దాడిలో మృతి చెందిన రెండు నెలల చిన్నారి కుటుంబసభ్యులకు న్యాయం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట రోడ్డుపై బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించి ధర్నా చేశారు. నాగర్ కర్నూల్ నుంచి సంఘటన జరిగిన కుమ్మెర గ్రామానికి పాదయాత్రగా బయలుదేరిన మర్రి జనార్దన్ రెడ్డి, పలువురు బీఆర్ఎస్ నాయకులు. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యే అని అన్నారు. నాగర్ కర్నూలు జిల్లా నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర జాతరలో జరిగిన ఇరు వర్గాల మధ్య జరిగిన గొడవలో రెండు నెలల పాప మృతి చెందింది, నిరసనగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు, జనసేన, బీఎస్పీ పార్టీ వివిధ కుల సంఘాలు పెద్ద ఎత్తున నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ ముందు రాస్తారోకో నిర్వహించారు.

## రహదారి నిబంధనలు పాటించాలి

**- ఎస్ఐ కే రాణి**

వీపనగండ్ల, ఫిబ్రవరి 23 (జనం సాక్షి)
వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం చౌరస్తాలో వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలు స్థానిక ఎస్సై వివరిస్తూ రహదారి నియమాలు తప్పకుండా పాటించాలని అన్నారు. ఆదివారం వాహనాల తనిఖీలో భాగంగా బొల్లారం చౌరస్తాలో వాహన దారుల ఉద్దేశించి మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి తప్పకుండా హెల్మెట్ ధరించాలని, లైసెన్స్ కలిగి ఉండాలని వాహనం రిజిస్ట్రేషన్ పత్రం వెంట ఉండాలని అన్నారు. కారు నడిపే వ్యక్తులు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని ప్రక్కన కూర్చునే వారు సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ట్రాఫిక్ నియమాల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.





# వ్యాయామం.. దివ్య ఔషధం..

- శారీరక దారుఢ్యంపై యువతలో పెరిగిన ఆసక్తి
- గ్రామాలకూ విస్తరిస్తున్న వ్యాయామశాలలు
- కండలు పెంచుకోడానికి యువత  కఠోర శ్రమ

**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 22( జనం సాక్షి )**

**మహిళల్లో పెరుగుతున్న ఆసక్తి...**

గతంలో వ్యాయామం అంటే కేవలం పురుషులకు సంబంధించినది మాత్రమే అనుకునే పరిస్థితి నుంచి నేడు సాధారణ మహిళలు కూడా వ్యాయామం పట్ల ఆసక్తి చూపుతున్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు కూడా ఎలాంటి సంకోచం లేకుండా వ్యాయామశాలలకు వెళ్లి వ్యాయామం చేస్తున్నారు. సౌందర్య కాంక్షతో పాటు కనీసం ఆరోగ్యం కాపాడుకోవాలనే తపన మహిళల్లోనూ పెరుగుతోంది. పలువురు మహిళలు ఇంట్లోనే వ్యాయామం చేసుకుంటున్నారు. అనారోగ్యం బారిన పడకుండా ఉండేందుకు వారు కనీసం లావు తగ్గేందుకైనా వ్యాయామాన్ని ఆశ్రయిస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో వ్యాయామశాలలు, వ్యాయామ సంస్కృతి విస్తరిస్తోంది.

**అందుబాటులోకి ఆధునిక పరికరాలు...**

ప్రస్తుతం జిల్లాలోని అన్ని వ్యాయామశాలల్లో (జిమ్లలో) ట్రెడ్ మిల్స్, రిక్యుంబెంట్, అప్ రైట్ బైక్, స్పిన్ బైక్, ఎలిప్టికల్ ట్రైనర్, మసాజర్, వంటి ఆధునిక పరికరాలు ఉన్నాయి. వీటితో కార్డియో వెస్కులర్ ఎక్సర్ సైజులు (వ్యాయామాలు) చేస్తున్నారు. ఈ వ్యాయామాలు రక్త ప్రసరణ సక్రమంగా జరిగి రక్త నాళాలలోని కొవ్వును తగ్గిస్తాయని, గుండె జబ్బులు, బీపీ, చక్కెరలను కూడా అదుపులో ఉంచుతాయని వ్యాయామ నిపుణులు, వైద్య నిపుణులు చెబుతు న్నారు. మనిషిని తీవ్రంగా వేధించే సర్వైకల్ స్పాండిలైటిస్, శ్వాస సంబంధిత సమస్యలు, ఆర్థ రైటిస్ వంటి సమస్యలను వ్యాయామం ద్వారా నివారించవచ్చని వైద్యులు చెబుతున్నారు. రోగు లకు ఇలాంటి వ్యాయామాలు చేయాలని  సిఫార్సు చేస్తున్నారు. అత్యాధునికమైన బెంచ్ ప్రెస్, షోల్డర్ ప్రెస్, సీటెడ్ చెస్ట్ ప్రెస్, స్టెప్పర్, మల్టీ స్టేషన్స్ వంటి పరికరాలతో చేసే వ్యాయా మాలతో ఒత్తిడికి సంబంధించిన రుగ్మతలు కూడా దూరమవుతాయని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇవన్నీ వ్యాయామ నిపుణుల సూచనలు, పర్యవేక్షణలోనే చేయాల్సి ఉంటుందఅంటున్నారు.

**వ్యాయామం కోసం పెరిగిన ఖర్చు...**

గతంలో ధనవంతులు తప్ప సామాన్యులు వ్యాయామం కోసం డబ్బులు ఖర్చు పెట్టేవారు కాదు. కానీ నేటి ఆధునిక సమాజంలో శారీరక దారుఢ్యానికి పెరిగిన ప్రాధాన్యం రీత్యా యువతి, యువకులు సగటున నెలకు రూ.1000 దాకా ఖర్చు చేస్తున్నారు. ఇంతకు ముందు ఎక్కడో ఒకరిద్దరు ధనవంతులు సొంతంగా వ్యాయామ పరికరాలు సమకూర్చుకునేవారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మధ్యతరగతి వారు కూడా వ్యాయామ పరికరాలు సొంతంగా ఇంట్లో పెట్టుకొనే పరిస్థితి వచ్చింది. రూ.8 వేలు నుంచి లభించే సాధారణ పరికరాలు  రూ. లక్ష దాకా ఖర్చు చేయాల్సిన ఆధునిక పరికరాల దాకా సొంతంగా కొనుగోలు చేసినవారు జిల్లాలో అనేక మంది ఉన్నారు. పారిశ్రామిక సంస్థలు గతంలో తమ యాజమాన్య సిబ్బందికి (అధికారులకు) మాత్రమే వ్యాయామశాలలు ఏర్పాటు చేసేవారు.

> సిక్స్ ప్యాక్  దేహం కోసం యువకులు ఆరాటపడుతున్నారు... సన్నజాజి తీగెలాంటి మేని కోసం యువతులు రకరకాల ప్రయత్నాలు చేస్తున్నారు.. నేటి ఆధునిక పోటీ యుగంలో మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేందుకు కూడా చక్కని రూపం, దేహ దారుఢ్యం అవసరంగా మారింది. అందుకే నేటి యువతలో దీనిపై ఆసక్తి రోజు రోజుకూ పెరుగుతోంది. యువతి, యువ కుల అవసరాలకు అనుగుణంగా వ్యాయామశాలలు (జిమ్ లు ) ఇబ్బడి ముబ్బడిగా విస్తరిస్తున్నాయి. సంగారెడ్డి జిల్లాలోని ముఖ్యమైన పట్టణాలతోపాటు మండల కేంద్రాలలో కూడా జిమ్ కేంద్రాలు వెలిశాయి.
>
> జిమ్ లకు  వస్తున్న వారిలో యువతఎక్కువ........
>
> రూపాన్ని చూడగానే అందరికీ అనిపించేది... ఓహో.. మనం ఇలా వుంటే ఎంతో బాగుంటుంది కదూ అని అనుకుంటారు. రెండు.. మూడేళ్లు కఠోరమైన శ్రమ చేస్తే కానీ దేహదారుఢ్యం పెరగదు. అందుకు  అనుగుణంగా యువత  జిమ్లకు వస్తున్నరు. యువతతో పాటు  వయసు పైబడినవారుమాత్రం ఫిట్నెస్ పాటు ఆరోగ్య పరిరక్షణ కోసం జిమ్  బాట పడుతున్నారు.

## అందరికీ దేహధారుఢ్యం అవసరమే

**– డాక్టర్ కృష్ణమూర్తి, సంగారెడ్డి.**



ప్రస్తుత సమాజంలో దేహ దారుఢ్యం ప్రతి ఒక్కరి అవ సరంగా మారింది. దీన్నే కళనే ప్రధాన వృత్తిగా ఎంచుకునే వారు కఠోర సాధన చేయాలి. క్రీడాకారులు తమ తమ క్రీడలో రాణించాలంటే కూడా వారికి దేహ దారుఢ్యం తప్పనిసరి. మండల ప్రాంతంలో కూడా ఆధునిక పరికరాలతో కూడిన వ్యాయామశాలలు వెలుస్తుండటం మంచి పరిణామం.
సంపూర్ణ ఆరోగ్యం ప్రతి ఒక్కరికి అవసరం. పేద, ధనిక, కుల, లేకుండా అందరూ యోగాలో శిక్షణ పొందాలి. యోగా వల్ల అనేక వ్యాధులు దూరమవుతాయి.







## ప్రధాని మన్ కీ బాత్ వీక్షించిన మున్సిపల్ చైర్ పర్సన్,బిజెపి నాయకులు

నారాయణపేటఫిబ్రవరి22 (జనం సాక్షి) :దేశ ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లా కేంద్రంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్,బిజెపి నాయకులు వీక్షించారు.ఈ సందర్బంగా శ్వేతా సత్యయాదవ్ మాట్లాడుతూ అన్ని అంశాల పై ప్రతి నెలకు ఒకసారి ప్రజల తో మమేకమై మాట్లాడే ఏకైక ప్రధాని నరేంద్ర మోడీ అన్నా రు.ప్రజలతో మాట్లాడుతు ప్రజల అభి ప్రాయాలు తెలు సుకుని వాటి అనుగుణంగా సంక్షేమ పథకా లను అమలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## మిఠాయిలు పంచి కృతజ్ఞతలు తెలిపిన చైర్ పర్సన్ శ్వేత సత్యయాదవ్



నారాయణపేట ఫిబ్రవరి 22(జనం సాక్షి): నారాయణపేట మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్యయాదవ్ ఆదివారం తను కౌన్సిలర్ గా గెలిచిన నాల్గవ వార్డులో ఇంటింటికి వెళ్ళి మిఠాయి పంపిణీ చేసి కృతజ్ఞతలు తెలిపారు.రాను మున్సిపాలిటీ చైర్ పర్సన్ కావడానికి ఈ వార్డు ప్రజల సహకారమేనని అన్నారు.మీ రుణం తీర్చు కుంటానని అన్నారు.పట్టణ అభివృద్ధి కోసం మీ సహకారంతో ముందుకు సాగుతామని అన్నారు.అందరి సహకారంతో పట్టణ ప్రగతి కి కృషి చేస్తానని అన్నారు.4వ వార్డు ప్రజల సహకారం జీవితాంతం గుర్తుండి పోతుందన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్,పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్,మాజీ కౌన్సిలర్ జయశ్రీ విజయ్ నవలే తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి గ్రామంలో సింగిల్ ఫేస్ బుడ్డి

**ఏర్పాటు చేసిన రెడ్డిపల్లి సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్**

జనంసాక్షి ఫిబ్రవరి22 నర్సాపూర్



నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా సింగిల్ ఫేస్ బుడ్డితో తక్కువ వోల్టేజ్ విద్యుత్ సమస్య ను రెడ్డిపల్లి సర్పంచ్ పద్మావతి అశోక్ గౌడ్ పరిష్కరించారు ఆదివారం ఈ సందర్భంగా పద్మావతి అశోక్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో తక్కువ ఓల్టేజీతో సింగల్ ఫేస్ విద్యుత్ సరఫరా చేయడం వల్ల ఇంట్లో ఎలక్ట్రిల్ వస్తువులు రిపేర్ ప్రమాదాలు ఘటనలను దృష్టిలో ఉంచుకొని నూతన సింగల్ ఫేస్ బుడ్డి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు విద్యుత్ సమస్య పరిష్కరించినందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# గౌడ కౌన్సిలర్లకు ఘన సన్మానం

**జై గౌడ ఉద్యమ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్**



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 22 (జనంసాక్షి): నాగర్ కర్నూల్ ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన గౌడ కులస్తుల కౌన్సిలర్లకు ఆదివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ గౌడ కౌన్సిలర్లకు జైగౌడ ఉద్యమ సంఘం నాగర్ కర్నూల్ జిల్లా వారిచే శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జైగౌడ ఉద్యమ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుండ్రాతి నారాయణ గౌడ్ కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గౌడ కులస్తులు అన్ని విభాగాలలో ప్రాతినిధ్యం వహించాలని, ప్రజలకు మెరుగ్గా ప్రజా సేవలందించుటకు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. జైగౌడ నాగర్ కర్నూల్ జిల్లా ఉద్యమ మహిళ అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువలో చేర్చుటకు ప్రతి గౌడ కులస్తుడు రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ సంక్షేమ విభాగాలలో ముందుండాలని ఆమెకోరారు. నాగర్ కర్నూల్ లో నూతనంగా ఎన్నికైన19వ వార్డుకౌన్సిలర్ కాటా గౌని సునీత శ్రీనివాస్ గౌడ్ ని, మూడో వార్డు నుండి ఎంపికైన వసంత సంతోష్ గౌడ్ని, 9వ వార్డ్ కౌన్సిలర్ గా గెలుపొందిన సుంకరి అలివేల, రాజేష్ గౌడ్ ని పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. నాగర్ కర్నూల్ పట్టణ ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి ప్రజాసేవలో నూతన కౌన్సిలర్లు ముందుండాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జై గౌడ ఉద్యమ యూత్ అధ్యక్షులు కటగౌని హరీష్ గౌడ్, ప్రసాద్ గౌడ్, సింగారి జ్యోతి గౌడ్, పలుస నిర్మల గౌడ్, గుండ్రాతి సత్యం గౌడ్, కల్పన, సువర్ణ, నిర్మల, యశోద, సుమతమ్మ, విద్య, పుష్ప, శోభ, హేమలత, కవిత, పద్మ,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో అందరు కలసిమెలసి ఉండాలి



### శ్రీ కృష్ణ విగ్రహ ప్రతిష్టాలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



నంగునూరు ఫిబ్రవరి 22 ( జనం సాక్షి) నంగునూర్ మండలం పాలమాకుల గ్రామం లో జరుగుతున్న శ్రీ కృష్ణ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం లో ఆదివారం రోజు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు . అనంతరం ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అద్భుతం గా జరిగింది.. యాదవుల కుల దైవం గా శ్రీ కృష్ణున్ని కొలుస్తారు.. గ్రామం లో శ్రీ కృష్ణ స్వామి ప్రతిష్ట జరగడం సంతోషంగా ఉంది. పాలమాకుల గ్రామం లో అందరు కలసి మెల్సి ఉండాలని, ఐక్యతతో అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుకోవాల న్నారు. ఎంతో ఐక్యత తో ఉన్న గ్రామం అదే ఐక్యత తో ఉండాలన్నారు. గ్రామం లోని ఊర చెరువు కు కాళేశ్వరం నీళ్లు నింపుతున్నాం.నిండు కుండల ఊర చెరువు నీళ్లతో కళకళ లాడుతుందని చెప్పారు.గ్రామం లో 100% సిసి రోడ్లు పూర్తి చేసుకున్నాం, సిద్దిపేట నియోజకవర్గం లోనే మొదటి వడ్ల కొనుగోలు కేంద్రం పాలమాకుల గ్రామం లో ఏర్పాటు చేసుకున్నాం. 15 ఏళ్లుగా వడ్ల కొనుగోలు కేంద్రం పాలమాకుల గ్రామం నుండే ప్రారంభిస్తున్న.. వడ్ల, మక్కలు కొనుగోలు కేంద్రం నాలుగు ఊర్లు అమ్ముకొనే విధంగా గ్రామం ఉపయోగ పడుతుందని చెప్పారు.. పాలమాకుల గ్రామం మీదుగా ఫోర్ లైన్స్ రోడ్డు చేసుకున్నము రెండు మూడు రోజుల్లో లైట్స్ కూడా ఏర్పాటు చేసుకుంటాం, పాలమాకుల మీదుగా రింగ్ రోడ్డు నిర్మాణం చేసుకొని నలుదిక్కుల రోడ్లు ఏర్పాటు చేసుకున్నామన్నారు. కెసిఆర్ ప్రభుత్వం 200 ఉన్న పెన్షన్ ను 2వేలు చేసాడు, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 4వేలు ఇస్తా అని మాట తప్పిందని చెప్పారు, మహిళలకు ఇస్తా అన్న 2500 ఏగొట్టిండని మండిపడ్డారు.. యాదవులకు స్థలం ఇప్పించి బోర్ మోటార్ కూడ ఏర్పాటు చేసిన యాదవుల కమ్యూనిటీ కి 5లక్షలు ఇచ్చానని గుర్తు చేశారు.గ్రామం లో బాలవికాస వాటర్ ప్లాంట్ నియోజకవర్గం లోనే మొట్టమొదలు ప్రారంభం చేసుకున్నాం.. నా స్వంత ఖర్చు లతో వాటర్ క్యాన్స్ ఇప్పించాను, ఉపాధి కూలీలకి వాటర్ బాటిల్స్, టిఫిన్ బాక్స లు ఇచ్చాను, ఊరు ఊరికి లైట్స్ ఇచ్చానని చెప్పారు.. ఇలా ఎల్లపుడు ప్రజల శ్రేయస్సు కు నా శక్తి వంచన లేకుండా పని చేస్తున్నాను.. ఎల్లప్పుడూ మీ సేవలో ఉంటానని. శ్రీ కృష్ణ స్వామి ఆశీస్సులతో అన్నింటా మంచి జరగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రాగుల సారయ్య మండల అధ్యక్షుడు లింగ గౌడ్, ఎడ్ల సోమిరెడ్డి ,దువ్వల మల్లయ్య ఎల్లంకి మైపాల్ రెడ్డి ,కోల రమేష్ గౌడ్ , ఎల్లంకి రవీందర్ రెడ్డి, వేణు చక్రవర్తి, గ్రామ సర్పంచ్ ఓజాలు ,శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామం బి ఆర్ఎస్ కార్యకర్తలు , గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.



## టిప్పర్ - కారు ఢీ

**ఒకరికి గాయాలు**

–కేసు నమోదు ఎస్సై బి నరేష్

తెలకపల్లి, ఫిబ్రవరి 22, (జనం సాక్షి):టిప్పర్ కారు ఢీకొన్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన బాలకృష్ణ తన భార్య కుమారుడు, లింగాల మండల కేంద్రానికి చెందిన తన బావమరిది మణికంఠతో కలిసి ఆదివారం కారు నెంబర్ టీజీ 31- బి-0301 కార్ లో నాగర్ కర్నూల్ నుండి లింగాలకు వెళ్తుండగా మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి గేటు దగ్గర వారు ప్రయాణిస్తున్న కారును లింగాల నుండి తెలకపల్లి వైపు అతివేగంగా వస్తున్న మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలానికి చెందిన టిప్పర్ కారును ఢీకొట్టడంతో కారులో ఉన్న డ్రైవర్ మణికంఠకు ఎడమ చేయికి తీవ్రగాయాలు కాగా వెంటనే 108 అత్యవసర వాహనంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న బాలకృష్ణ అతని భార్య కుమారునికి స్వల్ప గాయాలైనట్లు ఎస్ఐ తెలిపారు. బాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్ కొండాపూర్ గ్రామానికి చెందిన దొరమోని లింగం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు.



# ఘనంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం





సదాశివాపేట, ఫిబ్రవరి 22 ( జనం సాక్షి) సదాశివపేట పట్టణంలో జరిగిన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవానికి పట్టణంలోని నాయకులు హాజరైనారు. 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూర్వ విద్యార్థుల బృందం శాలువాతో ఘనంగా సన్మానించి ఆలయం తరపున మేమెంటోను అందజేశారు. కార్యక్రమంలో కాలనివాసులు స్వరూప, మాధవి, శశికళ ఆలయ కమిటీ సభ్యులు గంటశివన్న ఈశ్వరమ్మ, కనిగిరి శంకర్ అనురాధ, యాదగిరి రాధ, మాణిక్ ప్రభు మీనా, రమేష్ అపర్ణ, చిన్నపటేల్, పృథ్వీరాజ్, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, రాము, ఆంజనేయులు, అఖిల్, సోమ శంకర్, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల సహాయం

చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 22 : చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామంలో ఇటీవల మరణించిన వల్లూరి యాదమ్మ కుటుంబాన్ని ఓదార్చి తమ వంతు సహాయంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజె మల్లేశం, మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి, వీరన్న పేట కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుర్నా శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్దింటి రాకేష్ క్వింటల్ బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం మధు, పోకల పరశురాములు, కొమ్ము శంకరయ్య, గూడెపు నరసయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలుసాని సంతోష్ తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన వల్లూరి యాదమ్మ మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉండి ఆదుకుంటామని తెలిపారు.

## సీటు బెల్టు మా కోసం కాదు మీ కోసం

వెల్దండ ఫిబ్రవరి 22 (జనంసాక్షి) :
వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని, సీటు బెల్టు మా కోసం కాదు మీకోసం మీ కుటుంబ సభ్యులకు సీటు బెల్టు పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని కల్వకుర్తి సీఐ నాగార్జున వాహనదారులకు సూచించారు. వెల్దండ మండలం కొట్రు తండా ప్రధాన కూడలిలో ఆదివారం ఆయన వాహనాలను తనిఖీ చేశారు. కారులో వెళ్లేవారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకుని బైకులను నడపాలని సూచించారు. సీటు బెల్టు, హెల్మెట్ ఉంటే ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలతో బయటపడే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు.





## మృతుని కుటుంబానికి వంగ రాజేశ్వర్ రెడ్డి ఆర్థిక సహాయం

సిద్దిపేట, ఫిబ్రవరి 22( జనం సాక్షి)
సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామానికి చెందిన కర్రే పోచయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది . ఇట్టి విషయాన్ని ఉప సర్పంచ్ ఒగ్గు రాజేష్ వంగ రాజేశ్వర్ రెడ్డి తెలియజేయగా, వంగ రాజేశ్వర్ రెడ్డి వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుతూ తక్షణ సాయంగా రూ.5,000/- (ఐదు వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒగ్గు రాజేష్ గారు, ఒగ్గు మురళి, అనిల్, కనకయ్య, రామగళ్ళ రాజేష్, రామగళ్ళ మధు రాజు, వి .ఆర్.ఆర్ టీం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వేసవిలో జాలపల్లి గ్రామంలో నీటి ఎద్దడి లేకుండా చేయడమే లక్ష్యం



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 22: వేసవికాలం దృష్టిలో పెట్టుకొని జాలపల్లి గ్రామంలో ఇంటింటికీ సరిపడా మంచినీళ్లు అందించడమే గ్రామపంచాయతీ లక్ష్యం అని సర్పంచ్ కమలాకర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని నీటి ఎద్దడి నివారణకు మైసమ్మ బోర్ నుండి ఎస్సీ కాలనీ మినీ ట్యాంక్ వరకు నూతన పైప్ లైన్ వేయడానికి కొలతలు వేశామని, రానున్న రెండు మూడు రోజుల్లో నూతన పైపులైను ఏర్పాటు చేసి నీటి ఎద్దడి లేకుండా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, మాజీ వార్డ్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఉత్కంఠంగా కబడ్డీ

క్వార్టర్స్ ఫైనల్స్ కు దూసుకెళ్లింది. అటు నారాయణపేట మహిళల జట్టు సిరిసిల్ల జిల్లా టీం పై జరిగిన మ్యాచ్ లో 42-15 పాయింట్ల భారీ తేడాతో విజయం సాధించి క్వార్టర్స్ లోకి దూసుకెళ్లింది.

**క్వార్టర్ ఫైనల్ చేరిన జిల్లా జట్ల వివరాలు**

పురుషుల విభాగంలో నారాయణపేట, హన్మకొండ, మేడ్చల్, వనపర్తి, హైదరాబాద్, సంగారెడ్డి, గద్వాల్, రంగారెడ్డి మహిళల విభాగంలో నారాయణపేట, రంగారెడ్డి, నాగర్ కర్నూలు, హైదరాబాద్, కొత్తగూడెం, కరీంనగర్, ఖమ్మం, గద్వాల్ జిల్లా జట్లు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడ అధికారి శెట్టి వెంకటేష్,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రెటరీ శ్రీనివాస్ రెడ్డి నారాయణపేట జిల్లాలోని పిడి లు గొడుగు నర్సిములు, రత్నయ్య,బాలరాజ్ గౌడ్, వెంకటప్ప, రామకృష్ణ రెడ్డి, రాకేష్, అనంత సేన, ఊసు రవి, శ్రీధర్ గౌడ్, సాయినాథ్, మౌలాలి, రాజేశ్వరి, పరంజ్యోతి, రాజశేఖర్, నర్సింహారెడ్డి, విష్ణువర్ధన్, ఈశ్వర్, నరేష్, రూప, స్వరూప, రేణుక, పర్వీన్ బేగం, పిఈటి లు పాల్గొన్నారు.

## చైతన్య గీతాల ఆడియో ఆవిష్కరణ

కోహెడ ఫిబ్రవరి 22 (జనంసాక్షి): మండలంలోని గుండారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు తొగిటి సత్యనారాయణ చదువు, మిత్రుల ,పాఠశాల, నైతిక విలువల ప్రాధాన్యత ను తెలియచేసే పాటలు రాశారు. ఇందులో పిల్లలు కష్ట పడి చదివి తల్లితండ్రుల కళలను నెరవేర్చి మంచి పేరు తెచ్చుకోవాలని సందేశం ఉంది. ఈ ఆడియో ఆవిష్కరణ గుండారెడ్డి పల్లి వర కవి సిద్దప్ప ఆశ్రమంలో కవిచంద్ర మాణిక్యలింగం, సర్పంచ్ పిల్లి బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మాకు చదువు నేర్పిన ఉపాధ్యాయులు, గేయ రచయిత సత్యనారాయణ ప్రస్తుత సమాజంలో నైతిక విలువలు పెంపొందించే పాటలు రాసినందుకు అభినందించారు. మాణిక్య లింగం మాట్లాడుతూ మంచి భవిష్యత్తు ఉందని కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఓరుగంటి అశోక్ రెడ్డి, సుతారి కనకయ్య, డాక్టరు నరాల కోటేశ్వర్, యువ కవి అనంతవరం శ్రీనివాస్,పాల కేంద్రం డైరీ మాజీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ బట్టి లింగం, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప కామరథీ కళ్యాణంలో రాజేశ్వర్ రెడ్డి

సిద్దిపేట, ఫిబ్రవరి 22 ( జనం సాక్షి)
సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామంలో పెద్ద పండుగ సందర్భంగా బీరప్ప కామరథీ కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవానికి వంగ రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజల్లోపాల్గొన్నారు.గ్రామ ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి వంగ రాజేశ్వర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. గ్రామ అభివృద్ధి, ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణలో ఇలాంటి పండుగలు ముఖ్య పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామం సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో దుంపటి యాదగిరి, దుంపటి ప్రవీణ్, కరికే మల్లేశం, దుంపటి అనిల్, దుంపటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు సమిష్టిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అతివేగం, అజాగ్రత్త వల్లే ప్రమాదాలు

**- హద్నూర్ ఎస్సై సుజిత్**

న్యాల్ కల్, ఫిబ్రవరి 22, (జనం సాక్షి) : అతివేగం, అజాగ్రత్త, మద్యం సేవించి వాహనాలు నడపడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు జరిగే ఆస్కారం అధికంగా ఉందని, రోడ్డు ప్రమాదాల కట్టడికి వాహన చోదకులు దృష్టి సారించి, ప్రయాణికులు ప్రమాదాల బారిన పడి, ప్రాణాలు పోకుండా పోలీసులకు పూర్తిగా సహకరించాలని హద్నూర్ ఎస్సై సుజిత్ పలువురు వాహన చోదకులకు సూచించారు. ఆదివారం రాత్రి అల్లాదుర్గం - మెటల్ కుంట రోడ్డు, న్యాల్ కల్ మండలం, గంగువార్ ప్రధాన కూడలి వద్ద పలు వాహన చోదకులకు ఎస్సై అవగాహన కల్పించారు. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించి వాహనాల రాకపోకలు కొనసాగిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు.